

# రంగుటద్దాలు

పాలగిరి వేణు

శర్మిళ

ఎంత వద్దన్నా విన్లేదు రావుగారు ... భోజనం చేయకుండా వెళ్ళకూడదన్నాడు ...

"అయ్యో ! రాత్రి పదిన్నర బస్సుకు వెళ్ళాల్సిందే !.. మా ఆఫీసువాళ్ళు ఆ బస్సుకు సీటు కూడ 'రిజర్వు' చేయించారు ... నే వెళ్ళాల్సినపని ఎలాంటిదో మీకు తెలుసు..." అని అంటున్నా వినకుండా వాళ్ళావిడకు ఏవేవో పురమాయించి వంట చేయించారు రావుగారు.

భోజనం చేశాననే దానికన్నా 'కతికి' బయల్దేరాననడం సబబు. రూం చేరుకుని, సామానన్నీ ప్యాక్ చేయించి, హోటల్ బిల్లు చెల్లించి, ఆటోలోపడి బస్సు స్టేషన్ చేరుకునే సరికి, సరిగ్గా పదిన్నరయింది.

బస్సు ప్లాటులో లేదు. అక్కడే వున్న కంట్రోలర్‌ను అడిగాను.

కంట్రోలర్ 'సెట్' సర్దుకున్నాడు. కోటు సరిచేసుకున్నాడు. చెవిలో ఓ అగ్గిపుల్లను దూర్చి కెలుకుతున్నాడు. అయినా ముఖంలో "ప్రజాసేవయే మా కర్తవ్యం" అంటూ ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

"ఏం ?" అన్నట్టు చూశాడు.

"ఫెర్టిలైజర్ సిటీకి వెళ్లే బస్సు వెళ్ళిపోయిందాండీ !" అంటూ నెమ్మదిగా అడిగాను.

అతడు సీరియస్‌గా ముఖం పెట్టాడు ... ఏదో ఛార్జ్ తీశాడు. చిన్న దగ్గు దగ్గాడు. 'సమ్మర్ క్రాఫ్'ని ఒక్కసారి చేతో గట్టిగా రుద్దుకున్నాడు. ఒక్క నిముషం పాటు కళ్ళు మూసుకున్నాడు. నాకేమో కంగారుగా వుంది. నే వెళ్ళాల్సినపని అలాంటిది. అతడు కళ్ళు తెరిచాడు. ఎదురుగ్గా నేనే వున్నాను. అయినా నా చూపంతా చెవిలో వదిలివేయబడ్డ అగ్గిపుల్ల మీదే వుంది

"ఏం ?"

"ఫెర్టిలైజర్ సిటీకి వెళ్లే బస్సు వెళ్ళిపోయిందాండీ!" మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు.. ప్రక్కన 'ఫోన్' మోగింది... ఫోనెత్తాడు రెండు నిముషాలు కళ్ళు మూసుకునే మాట్లాడాడు. మాట్లాడుతున్నప్పుడు అగ్గిపుల్లను చెవిలో తిప్పుతూనే వున్నాడు కళ్ళు తెరిచాడు.

"ఏం ?"

"నా శ్రాద్ధం."

"అయితే ఎంక్వయిరీలో అడుగు" నా ముఖాన ఫెళ్ళుమని యిచ్చినట్టయ్యింది ఆ జవాబు.

అక్కణ్నించి ఏవగింపుగా ఎంక్వయిరీ వైపు కదలబోయాను. అక్కడే బీడీ కాలుస్తున్న ఓ పోర్టరును బస్సు గురించి వాకబు

చేశాను. "బస్సు యింకా వేళ లేదు. ఇంకో అరగంటకుగాని వేళ దు" అంటూ ఖాండ్రించి వుమ్మేశాడు. గౌరంగా జరిగి అలవాటుగా థ్యాంక్స్ చెప్పాను మెన్షన్ నాట్ అంటూ ఆ మహాశయుడు "అయ్యా! నేను కూడా మీలాంటి ప్రయాణీకుణ్ణే వే వెళ్ళాల్సింది గోదావరి ఖనికి" అంటు మళ్ళీ ఖాండ్రించ బోయాడు. భయపడి దూరంగా వెళ్ళి ఓ బెంచీమీద కూలబడ్డాను ప్రక్కనే ఓ కుర్రాడు ఇల్లస్ట్రేటెడ్ వీక్లీలో మునిగిపోయి వున్నాడు ఆ మ్యాగ్‌జైన్‌లోకి తొంగి చూశాను. అందులో ఓ బూతు పుస్తకం వుంది ఫోటోలు కూడా మంచి రంజుగా వున్నాయి. ఆ కుర్రాడి ముఖంలో కవళికలు క్షణక్షణానికి మారుతున్నాయి. ఇంకొంచెం దగ్గరకు జరిగాను ఆ కుర్రాడి వైపు... "చూస్తారా!" అంటూ బూతు పుస్తకాన్ని అందించబోయాడు ఆ కుర్రాడు నా బాధను భరించలేక ...

"వద్దన్నాను" నిజంగా చెప్పాలంటే చదవాలనే వుంది. కాని యీ సభ్య ప్రపంచం వుంది చూశారూ! మనల్ని, మన కోరికల్ని కరకర మని నమిలేస్తుంది. ఇంకో రెండు నిముషాలు అక్కడే కూలబడితే బావుంటుం దనుకున్నాను, కాని ఆ కుర్రాడు నా వైపు అదోలా తీక్షణమైన చూపుల్ని నా మీదకు విసిరి, ఆ పుస్తకాన్ని మూసేశాడు టప్పున. ఇకలాభంలేదనుకుని అక్కణ్ణించి లేచి కొంచెం దూరంగా కూచున్నాను. తలచుట్టూ దోమలు చెవుల్ని నంజుకు తింటున్నాయి. దోమల్ని తోలుకుంటూ రెండుసార్లు చప్పట్లు కొట్టాను. ఓ ఇరవైమంది దాకా తిరిగి నా వైపు చూశారు. నేను కూడా తిరిగి చూశాను ఎందుకైనా మంచిదని. వాతావరణం ఏంబాగాలేదు. అక్కణ్ణించి లేచాను.

నా వాచి చూశాను తలమీదున్న 'హాంగింగ్ క్లాక్'ను చూశాను రెండూ సరిగ్గా పదకొండు గంటలే చూపిస్తున్నాయి. నాకెందుకో సంతోషం కల్గింది. ఎందుకంటే పబ్లిక్ స్థలాల్లో వుండే యీ క్లాక్స్ ఎప్పుడూ సరిగ్గా పని చేయవు కాని యీ క్లాక్ కరెక్ట్‌గా టైం చూపిస్తోంది అంటే సామాన్యమా?...

ఆకలవుతోంది, రావు గారింట్లో ఎందుకు కతికానూ? శుభ్రంగా భోంచేసి వుంటే బావుండేది ప్రక్కనేవున్న స్టాల్లో బిస్కెట్ పొట్లంకొని వేడి కాఫీలో ముంచుకుతిన్నాను.

మళ్ళీ స్పాట్ కొచ్చాను. బస్సు రాలేదు.

'కంట్రోలర్ రూం దగ్గర కెళ్ళాను. ఎదురుగ్గా నల్లటి ముఖంలో పెద్ద పెద్ద మీసాలు...మనిషి భయంకరంగా వున్నాడు, నోట్లో కిళ్ళీ బిగించాడు, సిగరెట్ పొగ గుప్పున వదులుతున్నాడు.

"ఫెర్టిలైజర్ సిటీ కెళ్ళే బస్సు."

"ఎంక్వయిరీలో అడుగు."

ఇంకేం అడగాలో తెలియడం లేదు. అతడేమో మీసాల్ని మెలేస్తూ ఒక నిముషం చేతితోటి కాయితాల్ని తిరగేస్తూ, రెండో నిముషం ఆకాశం వైపు చూస్తున్నాడు. ఆకాశం లేదక్కడ పెద్దు పై రేకులున్నాయి.


"క్యా! భాయ్ సాబ్!! గోదావరి ఖనీ జానే కా సూపర్ డీలక్స్ బస్ చలే గయ క్యా!" అంటూ అడుగుతున్నాడు ఓ బట్టతల శాల్తీ, అతడి చేతిలో నశ్యం డబ్బా వుంది.

"నయ్! సాబ్!! గోదావరి ఖనీ సే అభీ తక్ బస్ నై ఆయా! ఇదర్ సే ఏక్ ఇస్పెసల్ బస్ దాల్నే కో కంట్రోలర్ సాబ్ దేక్‌రయ్" అంటూ ఆ శాల్తీ చేతిల్లోంచి నశ్యం డబ్బా అందుకున్నాడు. తెలుగు భాష చేసుకున్న పాపానికి నాకు చాల బాధకల్గింది. ఇంకో పది నిముషాలు అక్కడక్కడ తచ్చాడుతూ గడిపాను. టైం చూశాను. పదకొండున్నర చూపిస్తోంది నా వాచీ. హ్యాంగింగ్ క్లాక్ పదకొండే చూపిస్తోంది. అంటే యిందాక పడ్డ సంతోషమంతా గంగలోకి దూకినట్టయింది.

"భోయ్! భోయ్!!" మంటూ ఇఞ్జకుల నాటి బస్సొక్కటి వచ్చి స్పాట్‌లో ఆగింది.


అంతవరకు ఎక్కడున్నారో జనం ఒక్కసారిగా బస్సును అన్ని వైపు నుంచి ముట్టడించారు. కిటికీల్లోంచి సామాన్లు, తువ్వాళ్ళు విసిరి సీట్లు రిజర్వ్ చేయించుకున్నారు. కొందరు సొంతం కిటికీల్లోంచే దూరి బస్సుల్లోకి దూరారు నేను ఎలాగో బస్సులోకి చేరాను. ఎలాగో ఏమిటి? తోపుళ్ళకు, మోపుళ్ళకు ఆటోమాటిక్‌గా లోపలికి చేరవేయబడ్డాను జబ్బలు మాత్రం నొప్పెడుతున్నాయి. సూపర్ డీలక్స్ బస్‌కు ఎవరు రిజర్వ్ చేయించారో వారికే ఈబస్సు అన్నాడు డ్రైవర్ సాబ్. అప్పటికే సీట్లలో కూచుని హాయి ననుభవిస్తున్న వాళ్ళు, యిటు ప్రభుత్వాన్ని అటూ కార్పొరేషన్ను తిట్లతో దుమ్మెత్తిపోసారు. కొందరు మేము దిగమని ఏంచేస్తారో చేయండని అలాగే సీట్లలో భీష్మించుకు కూచున్నారు. డ్రైవరుసాబ్ అందరికి తలో విధంగా నచ్చచెప్పి, రిజర్వ్ చేయించని వాళ్ళను దింపి, బస్సును బయల్దేరించేసరికి యింకో అరగంట దాటింది.

నా పక్కన విండో సీటు ఖాళీగా వుంది. 'రాణిగంజ్'లో ఆ ప్యాసింజరు ఎక్కుతా డన్నారు డ్రైవరుగారు. అతడు రాకపోతే 'విండోసీట్లో' కూచుని అలా జారగిలబడి కళ్ళు మూసుకుని విశ్రాంతి తీసుకోవచ్చు. బస్సు కదిలింది. అలా కదిలిందో లేదో ఎవరోవచ్చి బస్సు తలుపు దబ దబ మని బాదుతున్నాడు. బస్సు ఆగింది. ముందున్న అతను తలుపు తీశాడు.



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
[illegible]

వరముల బలహీనత, గుప్తరోగములు, చర్మ వ్యాధులు, మొటిమలు, సెక్సు బలహీనతలకు ఉత్తమ చికిత్స



చేయబడును. పెండ్లి ముందు పెండ్లి తర్వాత యవ్వన నిపుణుని సంప్రదించండి.
Dr. Z. H. ROY (Govt Regd)
Dr. K. Kesava Rao (Govt Regd)
R.T.C. X Road, సంధ్యాటాకీస్ ఎదుట, హైదరాబాద్ - 20.
బ్రాంచి కృష్ణాటాకీసువద్ద, కడప.

ఆంధ్రపత్రిక
దినపత్రిక చదవండి!
◆ సాహిత్య సేవకు
◆◆ సాహిత్య స్థాయికి
◆ తాజా వార్తలకు
◆◆ కొత్త శీర్షికలకు
చదవండి!


# రంగుటద్దాలు

అతడు హడావుడిగా బస్సులోకి ఎక్కాడు. పెద్ద బ్రీఫ్‌కేసు, ప్యాక్ చేయబడిన పెద్ద అట్టపెట్టె మాత్రం వున్నాయి రెండు చేతులోను. సీటు వెతుక్కుంటూ వచ్చి నా ప్రక్కసీట్లో కూలబడ్డాడు. బస్సు కదిలింది

అతడి మొహమంతా చెమట్లు నిండాయి. జేబురూమాలుతో తుడుచుకున్నాడు. నెమ్మదిగా ఆయాసం తగ్గినట్టుంది.

"ఇంతసేపూ రాణిగంజ్ స్టాండులో వెయిట్ చేశానండీ! బస్సు ఎంతసేపూ రాకపోయేసరికి నే ఎదురు వచ్చాను ఆటోలో" అంటూ ఆయాసంగా చెప్తున్నాడు అతను నాతో.

"ఏమయితేనేం? సమయానికి వచ్చారు. ఇంకో సెకను లేటొచ్చినా బస్సు తప్పేది?"

"అవునండీ."

"మీ సీట్లో కూచుంటారా?"

"ఫర్వాలేదు సార్! నేను యిక్కడే కూచుంటాను" అంటూ రాక్‌లో అట పెట్టెను, బ్రీఫ్‌కేసును సర్దాడు.

అతడికి ధన్యవాదాలర్పించాను మనసులోనే. విండో సీటు ధర్మం చేయడం చాలా గొప్ప సంగతి, అందులోను రాత్రి ప్రయాణం. సీట్లో తాపీగా కూచుని సిగరెట్ వెలిగించి నాక్కూడా ఆఫర్ చేశాడు. వాసనగమ్మత్తుగా వుంది.

"ఇంపోర్టెడా!"

"అవున్సార్! డన్‌హిల్ కింగ్ సైజ్"

ఇంపోర్టెడ్ లైటర్‌తోనే సిగరెట్‌కు జీవం కలిగించాడు. గుండెలనిండా పొగపీల్చి ఒక్కసారిగా వదిలాను బైటకు చాల బావుంది. నేనింతవరకు యిలాంటి సిగరెట్ ముట్టుకోలేదు. సిగరెట్ కాలుస్తూ కిటికీగుండా బైటికి చూస్తున్నాను. టాంక్‌బండ్...రాణీగంజ్ ... కంటోన్మెంటు ఏరియాలోకి బస్సు చేరింది. లైట్లు తీసేశాడు డ్రైవర్. లోపలంతా చీకటిగా వుంది. చల్లని గాలి దూసుకొస్తోంది. కాని చలిగాలేదు.

ముందున్న సీట్లోంచి గురక వినపడుతూ వుంది.

"ఎంతవరకువెళ్తున్నారు?మాష్టారూ?"

"ఫెర్టిలైజర్ సిటీకి. మీరు?"

"నేను కూడ అక్కడికే!"

"ఓహో."

> ## "సెన్సార్"
>
> అసత్యం, అన్యాయం,
> అక్రమం, అధర్మం—
> వీటన్నిటినీ
> సెన్సార్ చేయించి
> 'అ' తొలగిస్తే—
> మానవత్వం
> ఉద్భవిస్తుంది!
> సమానత్వం
> విరాజిల్లుతుంది!
>
> — కోలపల్లి ఈశ్వరరావు

"ఎఫ్ సి. ఐ. లో పంజేస్తున్నారా?" అని అడిగాను

"లేదండీ! ఈష్ట్ కోస్ట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో మేనేజరుగా వుంటున్నాను."

"సివిల్ వర్క్స్!"

"ఔనండి రెసిడెన్షియల్ క్వార్టర్సు. ప్రస్తుతం ఏనభై లక్షల వర్కు మాది. ఎఫ్ సి ఐ. వాళ్లదే పనంతా. ఈ డిశంబరు కల్లా క్వార్టర్సు కంపెనీ వాళ్ళకు హాండోవర్ చేయాలి" అంటూ చెప్తున్నాడు అతడు.

నాకు మూడ్ వచ్చింది ఇంకో సిగరెట్ మొహమాటం లేకుండా అడిగిపుచ్చుకున్నాను. లైటర్‌తో వెలిగించాడు అతను. "ఈ యింపోర్టెడ్ సిగరెట్లు ఎలా సంపాదిస్తున్నారు? నిజం చెప్పమంటారా! నేను యీ సిగరెట్‌ను తాగడం మొదటిసారి చాలా లైట్‌గా బావుంది. ఎక్కణ్ణించి తెప్పిస్తారేమిటి?" అంటూ అతణ్ణి కదిపాను.

"చూడండి! గురువుగారు! మీరు ఏ సెంట్రలెక్సైజుకు సంబంధించినవారు కాదు కదా! నాకు యింపోర్టెడ్ మెటీరియలంటే చాల యిష్టం. ఈ నా బట్టలు, వాచీ, యీ లైటర్, నా కళ్ళకున్న యీ రిమ్‌లెస్ జోడు అన్నీ ఇంపోర్టెడే. మీకు ఎక్కడబడితే అక్కడ దొరుకుతాయి హైదరాబాదులో. పోనీలెండి గాని మీరెక్కడ ఏంజేస్తున్నారో చెప్పలేదు" అంటూ తన వాక్ప్రవాహానికి ఆనకట్ట కట్టాడు.

నేను పంజేస్తున్న కంపెనీ, జీతభత్యాల గురించి చెప్పాను. "ప్చ్" అంటూ చిన్న శబ్దం చేశాడు. అతడు నా పొజీషన్ గురించి తృప్తిపడినట్టు లేదు. అతడి సంపాదన

గురించి నేను అడగలేదు. అయినా ...

"చూడండి గురువుగారూ! నాకు ఓ పదిహేనువందల జీతం, ఫ్రీ క్వార్టర్స్, వచ్చే లాభంలో ఒక శాతం, మరీ బోనస్, ఇంకా పై లాభాలుంటాయనుకోండి" అంటూ ఒకరకంగా సాగదీశాడు.

"మీ కేం అదృష్టవంతులు. మే మూ వున్నాం చూశారూ, మాకొచ్చే సంపాదనలో సంసారం గడపటమే కష్టంగా వుంది యీ రోజుల్లో" అంటూ నా బాధను వెళ్ళబుచ్చాను.

"నాకు ముగ్గురు అమ్మాయిలు, ఫామిలీ ప్లానింగ్‌మీద నాకు నమ్మకం లేదండీ! ... మా ఆవిడక్కూడాను..."

మనిషి అల్లుకుపోతున్నాడు, విలాంటి ఆసరా లేకుండానే. మా సంభాషణ తోటి ప్రయాణికులకు విలాంటి యిబ్బంది కలిగించినట్లులేదు. ఎందుకంటే ఎవ్వరూ కూడ విసుగు లాంటిది చూపలేదు.

బస్సు స్పీడుగా పోతోంది. గాలి హోరు విక్కువైతే కిటికీ గ్లాసును మూశాను. అతడు ఏదో మాట్లాడుతూనే వున్నాడు.

"మీ ప్రాంతంలో విండలు విక్కువట గదా!"

"విండల్లో నిప్పుల్లో మాడుతున్నట్లుంటుంది. అందుకే నేను ఫ్రిడ్జ్ కొన్నాను. మా రెండోది చూశారూ! 'వింటర్'లో కూడ 'ఐస్ వాటర్' కావాల్సిందే! ఇంట్లో పిల్లలకుగాను 'ఏర్ కూలర్' కొన్నాను. ఇవన్నీ వుండి కూడ ఎండ ధాటికి తట్టుకోలేక పోతున్నాం స్వామీ!"

అతడి సంబోధన మాట మాటకు మారుతోంది. అయినా భరించక తప్పడంలేదు.

బస్సు ఆగింది. డ్రైవర్ బస్సు దిగి కిందికి నడిచాడు.

"దిగండి గురువుగారూ! కాఫీ తాగొద్దాం సిద్దిపేట వచ్చినట్లుంది" అంటూ అతడు లేచాడు. నేను కూడ లేచాను.

"మేష్టారూ! మీరేం అనుకోకపోతే విదురుగ్గా వుంది...రెండే రెండు పెగ్గులేస్తే గొంతు తడుపుకుందాం ... నిద్ర బాగా పట్టుతుంది కూడాను ... బస్సు కూడ ఓ పది నిముషాలు ఆగుతుంది..."

తలెత్తి విదురుగ్గా చూశాను ... అదో "వైన్ సెంటర్."

"క్షమించండి బ్రదర్! నాకు అలవాటులేదు. మీక్కావాలంటే వెళ్ళిరండి" అంటూ కాఫీ కోసం క్యాంటిన్ వైపు నడిచాను.

"సోలేండి" అంటూ నాతో పాటు వచ్చాడు అతడు.

సమోసాలు, కాఫీలు తీసుకున్నాం. బస్సు హారన్ వినిపించింది. మేం విక్కాక, బస్సు బయల్దేరింది.

"గెష్టుహౌస్ వుందిగా..."

"గెష్టు హౌస్ ఎందుకండీ! మా యింట్లోనే దిగొచ్చు మీరు."

"అబ్బే! మీకెందుకండి శ్రమ..."

"భలేవారు...గెస్ట్ హౌస్‌లో మీకు'రూం' దొరక్కపోవచ్చు కూడానూ ... మా యిల్లు చాల పెద్దది...మీక్కావాల్సిన సదుపాయాలన్నీ వున్నాయి..."

"థాంక్స్..."

కళ్ళు మూసుకున్నాను ... నిద్ర పట్టడం లేదు...

బస్సు మాంచి స్పీడుగా వెళ్తోంది ... విదురుగ్గా లారీలు మరీ వేగంగా...తప్పుకుంటూ సునాయాసంగా వెళ్తోంది బస్సు.

అతడు నిద్రలోకి జారినట్లున్నాడు. ఏలాంటి చలనం కూడా లేదు. సన్నని గురక వినిపిస్తోంది. నే వెళ్ళాల్సిన పని గురించి ఆలోచిస్తూ అలా కళ్ళు మూసుకున్నాను. అలాగే నిద్రలోకి...

బస్సు విక్కడెక్కడో ఆగినట్లుంది. సరిగా మెలకువ రాలేదు. మగతగా వుంది.

బస్సు ఫెర్టిలైజర్ సిటీ చేరేసరికి ఉదయం ఆరుగంటలయ్యింది. బస్సు ఆగుతూనే అతడు కళ్ళు తెరిచాడు. రాక్‌లోంచి తన సామాన్లు తీసుకుంటూ ఒక్కసారిగా నా మొహంలోకి చూసి హడావిడిగా బస్సు దిగి వెళ్ళిపోయాడు. నే నెందుకో నవ్వుకున్నాను. వింతో స్నేహంగా పలకరించాడు, కలుపుగోలుగా మాట్లాడాడు, తనేమాటలుకలిపి... మరిక్కడ? బస్సు దిగుతూనే కనీసం మాట వరుసకైనా చెప్పా పెట్టకుండా వెళ్ళిపోయాడు. అతని నైజం నా కెలాగో అనిపించింది. చూద్దాం. రేపైనా కలవకుండా పోతాడా? అప్పుడు?

విపడో కూలీనెత్తిన సామాను పెట్టి గెస్ట్‌హౌస్ చేరుకున్నాను. గెస్ట్‌హౌస్ చాలా బావుంది. సునాయాసంగా రూమ్ దొరికింది. పడకమీద అలా విశ్రమించాను. బాగా నిద్ర పట్టేసింది.

తలుపుమీద టకటకమంటూ చప్పుడైంది. తలుపు తీసి చూశాను గదా! విదురుగ్గా అక్కౌంటెంటు రాఘవగారున్నారు.

"రాండి! విలా వున్నారు?" అంటూ రాఘవగార్ని రూంలోకి ఆహ్వానించాను.

"ప్రయాణం బాగా జరిగింది కదా!"

"కులాసాగానే జరిగింది."


"ఇంకా విశ్రాంతి తీసుకుంటారా? ... లేక..."

"ఇప్పుడే బయల్దేరుదాం ... స్నానం ముగించుకువస్తాను", ఇంతలో "బ్రేక్‌ఫాస్ట్ తెప్పిస్తాను" అంటూ రాఘవగారు బెల్ మోగించారు.

'బాత్‌రూం' కెళ్ళాను ... స్నానం చేసి 'డ్రెస్' అయి బ్రేక్‌ఫాస్ట్ ముగించి బయల్దేరేసరికి పదిగంటలు దాటింది.

ఆఫీసు చాల దగ్గరగా వుంది. నడిచే వెళ్ళాం ... మేనేజర్ రూం 'వీట్'గా సర్ది వుంది ...

"ఈస్ట్‌కోస్ట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ"



# ఆంధ్రసచిత్రవారపత్రిక

## రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ—520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొ వడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ, చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి— హామీపత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని తిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ళ లంటిం చిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తరప్రత్యుత్త రాలకి తావులేదు కాని—తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయ వలసివస్తే రచయితలు— రచన పేరు— అది పంపిన తేదీ, వివ రంగా వ్రాయండే, వాటి గురించి పరిశీలించడం కష్టం,

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ళ లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతీ కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి.

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్లపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ రచనల ఎంపిక తరువాత వాటి పచురణ వీలు వెంబడి జరుగు తుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు [ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికి] అవి పడ్డ "ప్రతు"లను— కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలోపోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు.

సం॥

## రంగు టద్దాలు

మేనేజరుగా ఛార్జ్ తీసుకున్నాను. ఒక గంట అయ్యాక రాఘవగార్ని తీసుకుని "సైట్"కు బయలే రాను...

'సైట్'లో...

అతను 'డ్రాయింగ్స్' లో తదేకంగా దృష్టి నిలిపి 'మేస్త్రీ'కి ఏదో సలహాలిస్తున్నాడు. కళ్ళకు "గాగుల్స్"నోటో సిగరెట్ వున్నాయి, అతడు మమ్మల్ని గమనించడం లేదు.

"రాఘవగారూ అతడు..."

"సూపర్‌వైజరుగా వుంటున్నాడండీ! పనిలో మంచి దిట్ట ఒకసారి పిలుస్తా నుండండి" రాఘవగారు "కుటుంబరావ్రూ!" అంటూ ఒక్కసారి గట్టిగా కేకేశాడు.

అక్కణ్ణించే కుటుంబరావు తల పైకెత్తి మమ్మల్ని చూశాడు గాగుల్స్ తీసి జేబులో పెట్టుకున్నాడు సిగరెట్ తీసి విసిరేశాడు.

"వీరు రాంప్రసాద్ గారు. మన మానేజరుగా యీరోజు ఛార్జ్ తీసుకున్నారు."

"నమస్కారం సార్!" అంటూ కుటుంబ రావు ఎంతో వినయంగా చేతులు కలిపాడు.

ఇంతలో రాఘవగారు ఏదో పనున్నట్టు ముందుకు నడిచారు

"క్షమించండిసార్! మీతో రాత్రంతా..." కుటుంబరావు ముఖం దిగాలుగా వుంది.

"ఫర్వాలేదు లెవోయ్ అయినా ఉదయం నాతో చెప్పకుండానే బస్ దిగేశావ్"

"అవున్సార్! నా సామాన్లు తీసుకుంటూ మీ బ్యాగ్ వైపు చూశాను. ఆ బ్యాగ్‌పై మీ అడ్రసు చూసేసరికి నా తల తిరిగినట్టయ్యింది. రాత్రి మీతో ప్రయాణిస్తూ చెప్పిన గొప్పలు నిజం కావు సార్. నన్ను క్షమించండి"

"ఓకే! ఓకే!!" అంటూ ముందుకు నడుస్తూ, కుటుంబరావుని పిలిచి పై లాభాలుంటాయన్నాడు గదా! అవేంటో కనుక్కోవాలనిపించింది నాకు. వెంటనే కుటుంబరావును పిల్చి గెస్ట్ హౌస్‌లో కలవమని చెప్పాను, సాయంకాలం ఆరు గంటలు దాటాక.

**అంకితం**

మిత్రులు, స్నేహశీలి కే. శే. వి. పి. సోమశేఖర్‌రావుగారికి దుఃఖాశ్రువులతో...

— వేణు